# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం 2


సంపుటి : 01 | సంచిక : 315 | వరంగల్ | శనివారం, 26 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02




## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** వరంగల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిసి వినతిపత్రాలు అందజేశారు. కాకతీయ యూనివర్సిటీకి పీఎంఉషా నిధుల మంజూరు, వరంగల్ కోటలో పురావస్తు మ్యూజియం అభివృద్ధికి కేంద్ర నిధులు, వరంగల్‌లో నైలిట్ (NIELIT), సీఐటీడీ (CITD) కేంద్రాల ఏర్పాటు, పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (PSK) ఏర్పాటు అంశాలను ముఖ్యమంత్రికి ఎంపీ వివరించారు. వరంగల్‌లో ప్రస్తుతం ఉన్న పోస్టాఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (POPSK) స్థానంలో పూర్తిస్థాయి పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (PSK) ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

## ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం విజయవంతం

**హైదరాబాద్, పాలకుర్తి వాణి:** ప్రశాంతంగా ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం ముగిసింది. మహాగణేష్ నిమజ్జనం చూసేందుకు భాగ్యనగర వాసులతోపాటు వివిధ జిల్లాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలు భారీగా తరలివచ్చారు. నిమజ్జనోత్సవం సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే బాలాపూర్ గణేష్ నిమజ్జనం శోభయాత్ర వైభవంగా కొనసాగింది. చార్మినార్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ప్రశాంతంగా నిమజ్జోత్సవాలు ముగిశాయి.






WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




పాలకుర్తి వాణి

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | శనివారం, 26 సెప్టెంబర్ 2026





# విద్యార్థినులను ఎలుక కరిచిన సంఘటన కలకలం

- హుటాహుటిన దయాకర్ రావు విద్యాలయంకు రాక
- 'పాలకుర్తి వాణి' కథనంతో ఉన్నతాధికారులు సందర్శన



**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం లోని గురుకుల బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు ఎలుక కరిచిన పాలకుర్తి వాణి కథనం SM లో వైరల్ గా మారింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించి హుటాహుటిన విద్యాలయం కు చేరుకున్నారు. అక్కడ సిబ్బంది గేటు తాళం తీయకపోవడంతో బయటి వేచి చూశారు. భారీగా బిఆర్ఎస్ కార్యకర్తలు బాలికల తల్లిదండ్రులు తరలి రావడంతో ఈ ఘటనపై ఆయన ఆరా తీశారు. భద్రతా వైఫల్యాలు కరువయ్యా అని ఆవేదన వ్యక్తం చేశారు. కాసేపు ధర్నా చేశారు. పలు విద్యార్థి సంఘాల నాయకులు సైతం ఆందోళన చేపట్టారు. పాలకుర్తి వాణి కథనానికి జిల్లా అధికారులతో పాటు పాలకులు, పాలకుర్తి పంచాయతీ పాలకవర్గ సభ్యులు స్పందించారు. సర్పంచి విజయ ఆదేశాలతో విద్యాలయ పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను ముళ్ళ చెట్లను తొలగించే చర్యలు చేపట్టారు.



## నేడు జనగామకు మంత్రి పొంగులేటి పర్యటన

పాలకుర్తి వాణి, జనగామ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ప్రజా ప్రభుత్వంలో జనగామ నియోజకవర్గ రూపురేఖలు మార్చే పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, పేదల సొంతింటి కలను నిజం చేసే 'ఇందిరమ్మ ఇళ్ల' పంపిణీకి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 26న జనగామకు విచ్చేస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలని పార్టీ నాయకులు కోరారు.

## విద్యార్థుల భద్రత పై నిర్లక్ష్యమా.

**ఎలుకలు కరిచిన ఘటనపై ఆగ్రహం**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిద్రిస్తున్న 14 మంది విద్యార్థినులను ఎలుకలు కరిచిన ఘటన పై ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు వేరువేరుగా ఆందోళన చేపట్టారు. పాఠశాల ప్రధాన ద్వారం ముందు ధర్నాలకు దిగారు. ఉన్నంత అధికారులకు, మండల స్థాయి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. గురుకులాల నిర్వహణ, పారిశుద్ధ్యం, విద్యార్థుల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. పాఠశాల ఆవరణ చుట్టుపక్కల పరిశుభ్రత లోపించటం, మురుగునీరు, ముళ్ళ కంపలు, అపరిశుభ్రత కలిగి ఉండటంతో పాఠశాల గదుల పక్కనే చెత్తాచెదారం వంటి పదార్థాలు వేయడంతో ఎలుకలకు స్థావరంగా ఏర్పడిందని వారన్నారు. ఇప్పటికైనా ఉన్నంత అధికారులు పాఠశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని కోరారు. గతంలో కూడా ఈ ప్రాంతంలోని గురుకుల/హాస్టల్‌ల లో పాములు, విషపురుగుల సమస్యలపై ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలో శాశ్వత పరిష్కారం ఎందుకు చూపించలేదు.

## చాకలి ఐలమ్మ 131 వ జయంతి కార్యక్రమానికి కన్వీనర్ గా యాకన్న



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా నిర్వహిస్తున్న వీరనారి విప్లవ కెరటం చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్ర ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన మాదరాజు యాకన్నా నియమించింది. మాదరాజు యాకన్నా మాట్లాడుతూ నామీద నమ్మకం తో విరానారి చాకలి ఐలమ్మ 131 జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ గా నియమించినందుకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి , రజక కార్పొరేషన్ చైర్మన్ దాసరాజు అజయ్ కుమార్, ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేతురీ వెంకటేశం, ఉద్యమ నేత గంపల శ్రీనివాస్ కి కల్లెట్ల పెల్లి వెంకట్ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు.



## దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** అంత్యోదయ ఆలోచనకు ఆద్యుడు, ఏకాత్మ మానవతావాద దార్శనికుడు పూజ్య పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దీన్ దయ ఉపాధ్యాయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపన చేయడమే కాకుండా పార్టీని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తూ పార్టీయే జీవితంగా భావించి పార్టీ కొరకు తన జీవితాన్ని ,తన ప్రాణాన్ని సైతం అర్పించిన ప్రజా నాయకుడు అని పేర్కొన్నారు. వారి బాటలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు లకావత్ రవి నాయక్ ,మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజు ,పెనుగొండ సోమేశ్వర్ మండల ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్,మండల నాయకులు కరుణాకర్,ముస్కు ఉపల్లయ్య, ముస్కు చంద్రబాబు, ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** మండలంలోని వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తులు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. మండలంలోని పెద్దవంగర గ్రామంలోని సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అన్న ప్రసాద వితరణానికి ముఖ్యంగా దాతలుగా సహకరించిన రామచంద్రయ్య శర్మ, నిమ్మల శ్రీనివాస్, రామచంద్రారెడ్డి సార్ , శ్రీరాం రాము, ఎదునూరి సిరి శ్రీనివాస్, ఏదునూరి ఉపేందర్ ,బోనగిరి సాయికుమార్, అన్నపురం రవి, లకు ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత సోదర భావాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు భువనగిరి సాయికుమార్ ,శివ , ఏదునూరీ మహేష్, ఎల్లప్ప, కళ్యాణ్ , ముఖేష్ , శ్రీకాంత్ ,యాకన్న , సమ్మన్న, సమ్మన్న , మెకానిక్ యాకయ్య, నిరంజన్, యాకయ్య, వెంకన్న ,శ్రీనాథ్ , మహేష్, ఉడుత కార్తీక్ , సాయి కిరణ్ , కిరణ్ , బాలయ్య ,సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341